Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 37] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

**L.A. BILL No. 37 of 2023.**

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALISATION OF STAFF PATTERN AND PAY STRUCTURE) ACT, 1994.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the seventy-fourth Year of the Republic of India as follows:-

Short title and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Act, 2023.

(2) It shall come into force with immediate effect.

Amendment of section 4. Act No. 2 of 1994.

2. In the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Act, 1994, in section 4, in sub-section (2) after clause (g) the following clause shall be added, namely,-

"(h) to any appointment to be made in compliance with the decision of Council of Ministers vide resolution CR No. 141 / 2023, dated the 7th June, 2023.".

## STATEMENT OF OBJECTS AND REASONS

Kum. Shaik Jafreen, Indian Deaf Tennis Team Captain, represented India and got Bronze Medals in Mixed Doubles, Deaf Olympics 2017 & 2021. She represented India and held AISCD India No.1 and ICSD World No. 12 Deaf Tennis Ranking. She has also been conferred with National Awardee 2020. In recognition of her contribution in sports field to the Country as well as to the State of Andhra Pradesh, it has been proposed to appoint her as Deputy Registrar of Cooperative Societies under Group-I services in A&C Diepartment under sports category.

Therefore, the Council of Ministers vide Resolution No. 45/2022, dated the 7th March, 2022 resolved for providing job to Kum.Shaik Jafreen, Indian Deaf Tennis Captain from Kumool City, A.P. and Bronze Medalist in the Mixed Doubles in the Deaf olympics-2017 from among the backlog vacancies available for differently abled persons and the Honble Chief Minister in e-file No. YTC01- SPRTOSAAP(MISC)/160/2022, agreed to provide the post of Deputy Registrar of Co-Operative Societies to Kum. Shaik Jafreen, Indian Deaf Tennis Captain under Group-I Category by creating a supernumerary post. Subsequently, the Council of Ministers vide Resolution. No. 141/2023, dated the 7th June, 2023 resolved for creation of one Supernumerary post in the categoiy of Deputy Registrar of Cooperative Societies under Group I Services in Cooperation Dept., in Zone IV in the category of Differently Abled Persons under Sports quota to provide appointment to Kum.ShaikJafreen, Indian Deaf Tennis Captain from Kumool city, who achieved Bronze medal in the Mixed Doubles in Deaf olympics-2017. Accordingly, Govt, vide G.O.Ms.No.33 of Agri & Coop. (Coop.I) Dept., dt. 11.07.2023 accorded sanction for creation of a supernumerary post in the category of Deputy Registrar of Cooperative Societies in the pay scale of Rs.57100-147760/- under Group-I Services under Sports quota in the category of Differently Abled Persons in Zone-IV in the State, until a vacancy arises in direct recruitment quota after which the said post will cease to exist.

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Act, 1994 prohibits recruitment in any Public Service to any post except in the manner specified in clauses (a) to (c) of sub-section (1) of section 4 i.e., selection by Public Service Commission, Selection Committee or Employment Exchange.

For the purpose of giving effect to the above Resolutions of the Council of Ministers, it is now proposed for approval to amend section 4 of the Act 2 of 1994 suitably.

The Bill seeks to give effect to the above decision.

**BUGGANA RAJENDRANATH**
**Minister for Finance & Planning, Commercial Taxes, Skill Development & Training and Legislative Affairs.**

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Stair Pattern and Pay Structure) (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

BUGGANA RAJENDRANATH
**Minister for Finance & Planning, Commercial Taxes, Skill Development & Training and Legislative Affairs.**

Dr. P.P.K. RAMACHARYULU,
**Secretary General to State Legislature.**

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
## 2023, సెప్టెంబర్ నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

# 2023లోని 37వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది వెంటనే అమలులోకి రావలెను.

4వ పరిచ్ఛేదమునకు సవరణ. 1994లోని 2వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994లోని 4వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (2)లో, ఖండము (జి) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(హెచ్) 2023, జూన్ 7వ తేదీగల నెం.141/2023 సి.ఆర్. తీర్మానము ననుసరించి మంత్రిమండలి నిర్ణయమును పాటిస్తూ చేయబడునట్టి ఏదేని నియామకమునకు.".

## ఉద్దేశాలు - కారణాలు

భారత బధిరుల టెన్నిస్ టీమ్ కెప్టెన్ కుమారి షేక్ జఫ్రీన్, 2017 మరియు 2021 బధిరుల ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకాలు సాధించింది. ఆమె భారతదేశానికి ప్రాతినిధ్యము వహించి బధిరుల టెన్నిస్‌లో ఎఐఎస్‌సిడి భారత నెం.1 మరియు ఐసిఎస్‌డి ప్రపంచ నెం.12 ర్యాంకు సాధించింది. ఆమెకు 2020లో జాతీయ అవార్డు కూడా ప్రదానం చేయబడింది. క్రీడారంగంలో దేశానికి అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆమె చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా, క్రీడల కేటగిరీ క్రింద వ్యవసాయ మరియు సహకార శాఖలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్‌గా గ్రూప్-I సర్వీసులకు ఆమెను నియమించాలని ప్రతిపాదించడమయింది.

అందువలన, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు పట్టణమునకు చెందిన భారత బధిరుల టెన్నిస్ కెప్టెన్ మరియు 2017, బధిరుల ఒలింపిక్స్‌లో, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యపతకము సాధించిన కుమారి షేక్ జఫ్రీన్‌కు విభిన్న ప్రతిభావంతులకు అందుబాటులో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలలో నుండి ఉద్యోగం ఇవ్వడం కోసం 7 మార్చి, 2022వ తేదీగల తీర్మానం నెం.45/2022 ద్వారా మంత్రిమండలి తీర్మానం చేసింది. సూపర్ న్యూమరీ పోస్టును ఏర్పాటు చేయడం ద్వారా భారత బధిరుల టెన్నిస్ కెప్టెన్ కుమారి షేక్ జఫ్రీన్‌కు గ్రూప్-I కేటగిరీ క్రింద సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టును ఇవ్వడానికి ఇ-ఫైల్ నెం.వైటిసి01-ఎస్‌పిఆర్‌టి0ఎస్‌ఎపి (ఎంఐఎస్‌సి)/160/2022లో గౌరవ ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. తదనంతరం 2017 బధిరుల ఒలింపిక్స్‌లో, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించిన, కర్నూలు పట్టణానికి చెందిన భారత బధిరుల టెన్నిస్ కెప్టెన్ కుమారి షేక్ జఫ్రీన్‌కు క్రీడల కేటగిరీ క్రింద విభిన్న ప్రతిభావంతులైన వ్యక్తుల కేటగిరీలో నియామకం కల్పించడానికి జోన్-IVలో, సహకార శాఖలో గ్రూప్-I సర్వీసుల క్రింద సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ కేటగిరీలో ఒక సూపర్ న్యూమరీ పోస్టును ఏర్పాటు చేయడం కోసం 7 జూన్, 2023వ తేదీగల తీర్మానం నెం.141/2023 ద్వారా మంత్రిమండలి తీర్మానం చేసింది. తదనుసారంగా, రాష్ట్రంలో జోన్-IVలో, విభిన్న ప్రతిభావంతుల వ్యక్తుల కేటగిరీలో క్రీడల కోటా క్రింద గ్రూప్-I సర్వీసుల క్రింద రూ.57100-147760/- వేతన స్కేలులో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ కేటగిరీలో ఒక సూపర్ న్యూమరీ పోస్టును ఏర్పాటు చేయడం కోసం 11-07-2023వ తేదీగల వ్యవసాయ మరియు సహకార (సహకార.I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.33 ద్వారా మంజూరుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాలో ఒక ఖాళీ ఏర్పడునంతవరకు సదరు పోస్టు తరువాత మనుగడలో ఉండుట రద్దగును.

ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని (ఎ) నుండి (సి) వరకు ఖండములలో నిర్దిష్టపరచిన రీతిలో అంటే పబ్లిక్ సర్వీసు కమీషను, సెలక్షన్ కమిటీ లేదా ఉపాధి కల్పన కేంద్రం ద్వారా ఎంపికకు తప్ప ఏదేని పబ్లికు సర్వీసులో ఏదేని పోస్టుకు రిక్రూట్‌మెంట్‌ను నిషేధిస్తున్నది.

పైన తెలిపిన మంత్రిమండలి తీర్మానమును అమలుపరచు నిమిత్తం, 1994లోని 2వ చట్టములో గల 4వ పరిచ్ఛేదమును తగురీతిగా సవరించడానికి ఆమోదం కోసం ఇప్పుడు ప్రతిపాదించడమయింది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,

శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.